# మన హృదయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమను ఎలా వృద్ధి చేసుకోగలం?

﴿ كيف نزيد محبة النبي صلى الله عليه وسلم في قلوبنا ؟ ﴾

[ తెలుగు – Telugu – تلغو ]


**Islam Q&A**

అనువాదం : ముహమ్మద్ కరీముల్లాహ్

పునర్విమర్శ : షేఖ్ నజీర్ అహ్మద్



2010 - 1431

islamhouse.com

# ﴿ كيف نزيد محبة النبي صلى الله عليه وسلم في قلوبنا ؟﴾

« باللغة التلغو »

**Islam Q&A**

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد


2010 - 1431

islamhouse.com

# మన హృదయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమను ఎలా వృద్ధి చేసుకోగలం?

ఇతరములన్నింటి పైకంటే అధికంగా ఎవరైనా తమ హృదయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమను ఎలా అభివృద్ధి చేసుకోగలరు?.

అల్హందులిల్లాహ్ – సకల స్తోత్రములు అల్లాహ్ కొరకే.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై చూపవలసిన పటిష్టమైన ప్రేమకూ మరియు ముస్లింలోని ఈమాన్ (దైవవిశ్వాసం) కూ గట్టిసంబంధం ఉన్నది. ఎప్పుడైతే అతని ఈమాన్ (విశ్వాసం) పెరుగుతుందో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అతని ప్రేమ కూడా పెరుగుతుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించటమనేది అల్లాహ్ కు విధేయత చూపే ఒక ఉత్తమ ఆచరణ మరియు అది అల్లాహ్ మెచ్చుకునే స్థాయికి చేర్చే ఒక తిన్నటి మార్గం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించటమనేది ఇస్లాంలోని తప్పని సరి విధులలోని ఒక విధి.

సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లిం హదీథు గ్రంథాలలో నమోదు చేయబడిన ఒక హదీథులో అనస్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఇలా తెలిపినారు: “తమ తండ్రీ, బిడ్డలూ మరియు ఇతర మానవులందరికంటే ఎక్కువగా నేను మీకు ఇష్టంకానంత వరకూ, మీలో ఎవ్వరూ నిజంగా విశ్వసించలేదు.”

క్రింది విషయాలను గ్రహించటం ద్వారా మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమను పెంపొందించు కోవచ్చు:

1. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, తన ప్రభువైన అల్లాహ్ ద్వారా పంపబడినారు. తన దివ్యసందేశాన్ని మానవజాతికి అందజేయటం కొరకు మొత్తం సృష్టిలో నుండి అల్లాహ్ చే ఆయన ఎన్నుకోబడినారు. ఎందుకంటే అల్లాహ్ ఆయనను ఎంతో ఇష్టపడినాడు మరియు మెచ్చుకున్నాడు. ఒకవేళ అల్లాహ్ యే గనుక ఆయనను ఇష్టపడనట్లయితే, అల్లాహ్ ఆయనను ఎన్నుకునేవాడే కాదు గదా! కాబట్టి ఎవరినైతే అల్లాహ్ ప్రేమిస్తాడో, నిశ్చయంగా మనం కూడా వానిని ప్రేమించవలెను. అలాగే ఎవరితోనైతే అల్లాహ్ సంతోషిస్తాడో, మనం కూడా వానితో సంతోషంగా ఉండవలెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ‘అల్లాహ్

యొక్క ఆప్తమిత్రుడు (ఖలీల్)' అనే వాస్తవాన్ని మనం తప్పక గ్రహించవలెను. అలాంటి దగ్గరితనమే నిజానికి ఒక మహోన్నత స్థాయి మరియు ప్రేమ యొక్క శిఖరాగ్ర స్థానం.

సహీహ్ ముస్లిం హదీథు గ్రంథంలో నమోదు చేయబడిన ఒక హదీథులో జుందుబ్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతుండగా నేను విన్నాను: "నేను అల్లాహ్ సాక్ష్యంగా ప్రకటిస్తున్నాను – మీలో నుండి నా ఆప్తమిత్రుడు (ఖలీల్) ఎవరూ లేరు. ఇబ్రాహీమ్ అలైహిస్సలాంను తీసుకున్నట్లుగా, అల్లాహ్ నన్ను తన ఆప్తమిత్రుడిగా తీసుకున్నాడు. నేనే గనుక నా ప్రజల నుండి ఎవరినైనా నా ఆప్తమిత్రుడిగా తీసుకోదలిస్తే, అబూ బకర్ ను నా ఆప్తమిత్రుడిగా తీసుకుని ఉండేవాడిని."

2. అల్లాహ్ ఆయనను మొత్తం మానవజాతిలో అత్యున్నత స్థాయికి చేర్చటాన్ని మనం తప్పక గ్రహించ వలెను.

   సహీహ్ ముస్లిం హదీథు గ్రంథంలో నమోదు చేయబడిన ఒక హదీథులో అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించినారు: రసూలుల్లాహు సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "పునరుత్థాన దినమున నేను మానవజాతి నాయకుడిగా ఉంటాను, మొట్టమొదటగా సమాధి తెరుచుకోబడే వ్యక్తిని, మొట్టమొదటగా సిఫారసు చేసే వ్యక్తిని మరియు సిఫారసు చేయటానికి అవకాశం ఇవ్వబడే మొట్టమొదటి వాడిని."

3. మన వరకు ఇస్లాం ధర్మాన్ని అందజేసేందుకు ఆయన అనేక కఠిన పరీక్షలూ మరియు తీవ్రమైన కష్టాలూ అనుభవించారనే విషయాన్ని మనం తప్పకుండా గ్రహించవలసి ఉన్నది. ఇస్లాం ధర్మప్రచార మార్గంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హింసించబడినారనే, పీడించబడినారనే, దాడికి గురయ్యారనే, దూషించబడినారనే మరియు అవమానించబడినారనే విషయాన్ని మనం తప్పక గుర్తుంచుకోవలెను; ఆయన దగ్గరి ప్రజలే ఆయనను కాదన్నారు మరియు ఆయనపై పిచ్చివానిగా, అసత్యవాదిగా, మంత్రగానిగా అపనిందలు మోపినారు. అక్కడితో ఆగక, వారు ఆయనతో పోరాటాలు కూడా జరిపినారు. మన వరకు చేరేటట్లు ధర్మాన్ని కాపాడటం కోసం ఆయనా ప్రజలతో పోరాడినారు; తన జన్మస్థానం నుండి మరియు తన ప్రజల నుండి ఆయన బహిష్కరించబడినారు.

4. ఆయనను గాఢంగా ప్రేమించిన ఆయన ఉత్తమ సహచరుల (సహాబాల) ఉదాహరణలను మనం తప్పకుండా అనుసరించవలెను. తమ సంపద కంటే మరియు సంతానం కంటే, ఇంకా అక్కడితో ఆగక తమ స్వంత ప్రాణం కంటే అధికంగా వారు ఆయనను ప్రేమించినారు. ఉదాహరణకు:

ముస్లిం హదీథు గ్రంథంలో నమోదు చేయబడిన ఒక హదీథులో అనస్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించినారు: ఒక మంగలివాడు రసూలుల్లాహు సల్లల్లాహు అలైహి వసల్లంకు క్షవరం చేస్తుండగా, ఆయన వెంట్రుకలు క్రింద పడకుండా తమలో ఎవరో ఒకరి చేతులలోనే పడేటట్లు తీవ్రంగా ప్రయత్నిస్తూ, ఆయన సహచరులు ఆయన చుట్టూ గుమిగూడటాన్ని నేను చూసాను.

సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లిం హదీథు గ్రంథాలలో నమోదు చేయబడిన మరొక హదీథులో అనస్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించినారు: "ఉహద్ రోజున కొందరు ప్రజలు రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను వదిలి, పారిపోయారు కానీ, అబూ తల్హా (రదియల్లాహు అన్హు) ఆయనను కప్పివేస్తూ, ఆయన ముందు కవచంలా నిలబడినారు. అబూ తల్హా బాణవిద్యలో ప్రవీణుడు. ఆయన ధాటికి ఆరోజున రెండు లేదా మూడు ధనుస్సులు విరిగి పోయాయి. బాణాలతో నిండిన అంబుల పొదిని మోసుకు వెళ్ళే వ్యక్తి తన వద్దకు రాగానే, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ఇలా పలికేవారు: 'వీటిని అబూ తల్హాకు ఇవ్వు.' ఆ క్లిష్టసమయంలో ప్రజలను చూడటానికి రసూలుల్లాహు సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడైనా తన తల పైకెత్తితే, అబూ తల్హా వెంటనే ఆయనతో ఇలా అనేవారు: ఓ రసూలుల్లాహ్, నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగం అవుగాక. మీ తలను పైకెత్త వద్దు. అలా చేయటం వలన శత్రుబాణాలు మీకు తగలవచ్చు. బాణాల కొరకు మీ మెడ కంటే ముందు నా మెడ ఉంచుతున్నాను. (మీ మెడలో బాణాలు గ్రుచ్చుకోకుండా నా మెడతో అడ్డుకుంటాను)"

5. ఆయన యొక్క సున్నతులను తప్పకుండా మన మాటలలో మరియు చేతలలో అనుసరించవలెను. మీ పూర్తి జీవితాన్ని ఆయన చూపిన సున్నతు మార్గం పైనే నడిపించవలెను. ఆయన పలుకులను ఇతరుల పలుకుల కంటే ముందుగా ఉంచవలెను. మరియు ఆయన ఆదేశాలను ప్రతి ఒక్క ఇతర విషయం కంటే ముందుగా ఉంచవలెను; మరియు ఆయన యొక్క ఉత్తమ సహచరుల, వారి తరువాత వచ్చిన ఉత్తముల (తాబెయీన్) మరియు వారి తరువాత నేటి వరకు వచ్చిన అహ్లె సున్నతుల్ జమఆత్ అనబడే సజ్జనుల పద్ధతి (అఖీదాహ్) నే మీరూ అనుసరించవలెను. మరియు నూతన కల్పితాలను బహిష్కరించ వలెను - ముఖ్యంగా రాఫిదీలు అనబడే షియా వర్గాల కల్పితాచారాలను మరియు నూతన పోకడలను. వారి హృదయాలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా గడ్డకట్టి పోయినవి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పైకంటే అధికంగా తమ ఇమాములకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పై చూపవలసిన ప్రేమ కంటే అధికంగా వారు తమ ఇమాములపై చూపుతున్నారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రేమించటంలో మరియు మన పిల్లల, తల్లిదండ్రుల, బంధువుల, ఇంకా మన స్వంత ప్రాణం కంటే ఎక్కువగా ఆయనను ఇష్టపడటంలో మనకు సహాయపడమని అల్లాహ్ ను వేడుకుందాము.

అల్లాహ్ యే సర్వజ్ఞుడు.

**Islam Q&A**

http://islam-qa.com/en/ref/2431

**كيف نزيد محبة النبي صلى الله عليه وسلم في قلوبنا ؟**

**كيف يستطيع المسلم أن ينمّي داخله محبة النبي صلى الله عليه وسلم أكثر من أي شيء آخر في الدنيا ؟.**

http://islam-qa.com/ar/ref/2431

http://islam-qa.com/en/ref/2431

http://islam-qa.com/en/ref/2431